# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 262 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 28 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్



## సంస్కరణల సారథి

# మన్మోహన్

మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము

ప్రధాని మోదీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి

కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి

వారంపాటు దేశంలో సంతాప దినాలు

అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రధాన కార్యాలయాలపై జాతీయ జెండా అవనతం

**న్యూఢిల్లీ డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం):** భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హెూంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్ను మూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ 'ఆర్థికవేత్తగా, సంస్కరణల సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు ..మిగతా 2లో



## మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

ఖర్గే తదితరులు శ్రద్ధాంజలి

నేడు ఏఐసీసీ కార్యాలయానికి పార్థివ దేహం



**న్యూఢిల్లీ డిసెంబర్ 27(ప్రభాత ఉదయం):** భారత మాజీ ప్రధానమంత్రి, దేశ ఆర్థిక సంస్కరణల రూపకర్త మన్మోహన్ సింగ్ (92) పార్థివ దేహానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు సోనియా గాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నివాళులు అర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాహుల్ గాంధీ మాట్లాడుతూ 'మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా అపారమైన జ్ఞానం, సమగ్రతతో భారతదేశాన్ని అభివృద్ధి వైపు నడిపించారు. ఆయనలోని వినయం, ఆర్థికశాస్త్రంపై ఆయనకున్న లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. నా జీవితంలో ఎంతో ముఖ్యమైన ఓ గురువును కోల్పోయాను' అని అన్నారు. ప్రియాంకా గాంధీ వాద్రా, ఆమె భర్త రాబర్ట్ వాద్రా సైతం మన్మోహన్ నివాసానికి చేరుకున్నారు. రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ మన్మోహన్ ఎల్లప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తూ దేశ అభివృద్ధికి కృషి చేసేవారని పేర్కొన్నారు. ఆర్థిక విషయాలపై ఆయనకు చాలా జ్ఞానం ఉందని అన్నారు. మన్మోహన్ సింగ్ యూపీఏ హయాంలో ..మిగతా 2లో

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి


మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ డిమాండ్



**న్యూఢిల్లీ డిసెంబర్ 27(ప్రభాత ఉదయం):** మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ..మిగతా 2లో

## పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

బ్రిడ్జిపై నుంచి పడ్డ బస్సు: 8 మంది మృతి



2



2

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్

ఫార్ములా ఈ-కార్

## రేసింగ్ కేసు

31 వరకు కేటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు

హైకోర్టులో విచారణ.. 31కి వాయిదా

2





2

అల్లు అర్జున్ బెయిల్

## పిటిషన్ విచారణ

సోమవారానికి వాయిదా వేసిన కోర్టు

వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ



## ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసు

హైదరాబాద్ డిసెంబర్ 27(ప్రభాత ఉదయం): ఫార్ములా ఈ కార్ రేసింగ్ వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. హైకోర్టు ఆదేశం మేరకు ఏసీబీ కౌంటర్ దాఖలు చేసింది. కేటీఆర్‌ను అరెస్టు చేయకుండా జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలని ఏసీబీ కోరింది. కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దన్న ఉత్తర్వులను ఈ నెల 31వ తేదీ వరకు కోర్టు పొడిగించింది. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 31వ తేదీకి వాయిదా వేసింది. ఈ నెల 30 వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని వారం రోజుల క్రితం హైకోర్టు ఏసీబీని ఆదేశించిన సంగతి తెలిసిందే.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

హైదరాబాద్ డిసెంబర్ 27(ప్రభాత ఉదయం): కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ప్లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ఫైల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిరదంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనంలోకి వెళ్లిపోతుందన్నారు. బ్యాంకు ఖాతాల వివరాలు, ఫొటోలు, వీడియోలు, కాంటాక్ట్ నంబర్లు, ఇతర ఫైల్స్ తీసేసుకుంటారు. కాబట్టి నూతన సంవత్సర సందేశాల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఇప్పటికే పెద్ద ఎత్తున సందేశాలు పంపుతున్న సైబర్ కేటుగాళ్లు రాబోయే రెండు, మూడు రోజుల్లో తమ దాడుల్ని తీవ్రతరం చేసే అవకాశం ఉంది, జాగ్రత్త అంటూ సజ్జనార్ ట్వీట్ చేశారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు అండగా ఉంటుంది

**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్**

కూకట్‌పల్లి,డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం) నిరుపేదలకు ఎల్లప్పుడు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా ఉంటుందని శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంశిగుడా నివాసముండే మంజుల అనారోగ్య కారణంగా ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందిన అనంతరం శేరిలింగపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ని సంప్రదించగా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేయించారు. శుక్రవారం వారికి మంజూరు అయిన 60,000/- చెక్కును నియోజకవర్గ నాయకులతో కలిసి బాధితురాలికి శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు పట్వారీ శశిధర, వెంకన్న,శ్రీనివాస్ తదితరలు పాల్గొన్నారు..



## రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురేస్తాం

**మాధవరం కాంతారావు**

కూకట్‌పల్లి,డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం) తెలంగాణ రాష్ట్రంలో పోలింగ్ బూత్ స్థాయి నుండి బిజెపిని మరింత బలోపేతానికి ఆపార్టీ నేతలు పనిచేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిజెపి పోలింగ్ బూత్ కమిటీల సమవేశానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి, కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్య రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు పూర్తి చేసిన సభ్యత్వ నమోదు, పోలింగ్ బూత్ కేంద్రాలకు సంబంధించిన బూత్ అధ్యక్షులు వారి పూర్తి కమిటీల నియామక వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కన్వీనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ పట్ల సానుకూలత ఉందని తదనుగుణంగా బిజెపి సభ్యత్వాలు సుమారు ఆశించిన స్థాయిలో నమోదు కావడం హర్షించదగ్గ విషయమని, ఇక పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ బలోపేతానికి అన్ని చర్యలు చేపట్టి వీలైనంత త్వరగా బూత్ కమిటీలను పూర్తి చేయాలని డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దిశానిర్దేశం చేశారు. అనంతరం మాధవరం కాంతారావు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సవంలా జరుగుతుందని, భాజపా అభిమానులు, మద్దతుదారులతో పాటు సామాన్యులు సైతం పార్టీ మెంబర్షిప్ తీసుకోవడం రెట్టింపు ఉత్సాహాన్ని పార్టీ శ్రేణుల్లో నింపుతుందని అన్నారు. కాగా అసెంబ్లీ స్థాయిలో ఇప్పటికే యాభై వేలు పై చిలుకు సభ్యత్వాలను పూర్తి చేయడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ పాలనా వైఫల్యాలను మరింతగా ప్రజలోకి తీసుకెళ్ళి రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో బిజెపి సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్య ప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీధర్ రావు, బిజెపి శ్రేణులు భగవంత్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, రాము, గోపి, అనీల్, సంతోష్, శేఖర్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సంస్కరణల సారథి మన్మోహన్





మొదటి పేజీ తరువాయి...

చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం ఏడు రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది.

92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడిరచింది. ఆయన మృతికి సంతాప సూచికంగా ఏడు రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడిరచాయి.

## మన్మోహన్‌కు సోనియా, రాహుల్ నివాళి

మొదటి పేజీ తరువాయి...

2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా పని చేశారు. కాంగ్రెస్ పార్టీతో, గాంధీ కుటుంబంతో మన్మోహన్‌కు మంచి సంబంధాలు ఉన్నాయి. గురువారం రాత్రి ఆయన మరణవార్త తెలియడంతో కర్ణాటకలోని బెళగావిలో జరుగుతున్న సీడబ్ల్యూసీ సమావేశాలను అర్ధంతరంగా ముగించి, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ వెంటనే దిల్లీకి బయలుదేరారు. దిల్లీలోనే ఉన్న సోనియా, ప్రియాంక ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.శనివారం ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడిరచారు. దీనిపై అధికారిక ప్రకటన చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మన్మోహన్ పార్థివ దేహాన్ని ఆయన నివాసంలో ఉంచారు. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

## మన్మోహన్‌కు రేవంత్ నివాళి

మొదటి పేజీ తరువాయి...

ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేల్కైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు మన్మోహన్ సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని,దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.



## పేదల కోసం ఆలోచించే మంచి మనుస్సున్న వ్యక్తి ఏవీఎస్ రెడ్డి



విశ్రాంత ఐఏఎస్ అధికారి దివంగత ఏవీఎస్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న రాజేంద్రనగర్ మానసా హిల్స్ సమీపం లోని ఏవీఎస్ కాలనీ వాసులు

బుద్వేల్, డిసెంబరు27(ప్రభాత ఉదయం): విశ్రాంత ఐఏఎస్ అధికారి దివంగత ఏవీఎస్ రెడ్డి పేదల పెన్నిధి అని రాజేంద్రనగర్ మానసహిల్స్ సమీపంలో గల ఏవీఎస్ రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సంజీవ అన్నారు. ఏవీఎస్ రెడ్డి వర్ధంతి ని పురస్కరించుకుని శుక్రవారం కాలనీలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంజీవ మాట్లాడుతూ, కొండల్లో రాళ్లు కొడుతూ జీవించే వడ్డెరలను గుర్తించి జాతీయ గ్రామీణాభివృ ది పంచాయతీరాజ్ సంస్థ ఆవరణలో ఏర్పాటు చేసిన రూరల్ టెక్నాలజీ పార్కు సమయంలో 23 మందికి ప్రభుత్వం నుంచి స్థలాలు ఇప్పించి వారికి ఇండ్లు కట్టించిన మహానుభావుడు ఏవీఎస్ రెడ్డి అని కొనియాడారు. పేదల కోసం ఆలోచించే మనుస్సున్న మహారాజు ఏవీఎస్ రెడ్డి అని గుర్తు చేశారు. ఏవీఎస్ రెడ్డి తనయుడు విజయ క్రిష్ణ తమ కాలనీలో నివాసం ఉంటున్న వారికి మరుగుదొడ్లు నిర్మించి ఇచ్చాడని గుర్తు చేశారు. ఆ కుటుంబానికి ఏవీఎస్ రెడ్డి కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు ఎప్పటికి రుణపడి ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు చెన్నమ్మ, మల్లేశ్, సాయిలు, హనుమంతు, ఎల్లయ్య, దేవమ్మ, బండారి శివరాం తదితరులు పాల్గొన్నారు.

**విగ్రహం ఏర్పాటు చేసిన బండారు యాదయ్య చిత్రపటానికి నివాళులు :**

ఏవీఎస్ రెడ్డి కాలనీలో దివంగత ఐఏఎస్ అధికారి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన దివంగత బండారి యాదయ్య చిత్రపటానికి సైతం కాలనీ వాసులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ

**సోమవారానికి వాయిదా వేసిన కోర్టు.. వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ**

హైదరాబాద్ డిసెంబర్ 27(ప్రభాత ఉదయం): నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడిరది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా డిసెంబర్ 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడిరచింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

**మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్**

శంషాబాద్, డిసెంబర్ 28( ప్రభాత ఉదయం) దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశానికి తీరని లోటు అని శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ అన్నారు. మండల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్. తదితరులు నివాళులు అర్పించిన దేశానికి మన్మోహన్ సింగ్ చేసిన సేవలను కొనియాడారు. దూరదృష్టి గల నాయకుడు, ప్రఖ్యాత ఆర్థికవేత్త, రాజనీతిజ్ఞుడు, భారతదేశ పురోగతికి ప్రపంచ స్థాయికి తీసుకెళ్లిన మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు హక్కుగా కల్పించిన ఘనత మన్మోహన్ సింగ్ కీ దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి శ్రీకాంత్ యాదవ్. తాజ్ బాబా. పిల్లన గ్రోయిల శ్రీధర్ యాదవ్. బొబ్బిలి శేఖర్. నర్సింగ్ రావు. నజీరుద్దీన్ . మిట్టు . అంజయ్య సంజీవ్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.




## దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిన పెట్టిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్

**మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు**

**ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి**

కూకట్‌పల్లి,డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం) భారత దేశ మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ హఠాన్మరణంతో కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాలానగర్ డివిజన్ లోని ప్రశాంత్ నగర్ లో ఏర్పాటు చేసిన మెన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఆర్థిక వ్యవస్థను ఒక గాడిన పెట్టిన మహోన్నత నేత మన్మోహన్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నేత బందీగ నర్సింహ, ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, కూకట్ పల్లి నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సలీం, బాలానగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్షాద్ సోను, ఎం.శ్రీనివాస్, నరేష్, ఆలీమ్, ఖాదర్, రుక్ మొద్దీన్, అక్రమ్, జమీర్, శంకర్ గౌడ్, సోహెల్, జమీల్, ముస్తఫా, లక్ష్మణ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు


ఉడంగడ్డలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్నమహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎ సదాలక్ష్మి


ఆరాంఘర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పిస్తున్న ఎన్ ధనుంజయ, బొక్క ప్రభాకర్ రెడ్డి, తదితరులు


పీడీపీ చౌరస్తాలో మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్ తదితరులు


రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా లో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన పంబాల రాజు, పచ్చ నర్సింగ్ రావు తదితరులు

బుద్వేల్ డిసెంబరు27(ప్రభాత ఉదయం): భారత దేశ ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ సింగ్ దేశాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టడానికి చేసిన కృషి ఎంతో గొప్పదని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉ పాధ్యక్షురాలు ఎ.సదాలక్ష్మి, కాంగ్రెస్ రాజేంద్రనగర్, మైలార్దేవుపల్లి, అత్తాపూర్ డివిజన్ల అధ్యక్షులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, ఎన్.దనుంజయ, ప్రవీన్ రెడ్డి లు అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపం తెలుపుతు శుక్రవారం ఆరాంఘర్ బాబు జగ్జీవన్ం చౌరస్తా, పీడీపీ చౌరస్తా, రాజేంద్రనగర్ అంబేద్కర్ చౌరస్తా, ఉ డంగడ్డ దళిత బస్తీలలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. దేశం ఓ గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందన్నారు. రెండు పర్యాయాలు దేశ ప్రధానిగా ఉన్నప్పటికి ఎలాంటి ఆడంబరాలకు పోక నిస్వార్ధంగా దేశానికి సేవ చేసిన మహ నీయుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు పలుగుచెరువు మహేశ్. మహ్మద్ ఖాలేద్, మహ్మద్ ఇస్మాయిల్, ప్రభాకర్ రెడ్డి , బొల్ల వెంకటేశ్, రవీందర్ రెడ్డి , ఎం.భాస్కర్ గౌడ్, గోల్కొండ యాదయ్య, పచ్చ నర్సింగ్ రావు, పంబాళ్ల రాజు, వీర్లపల్లి నవీన్, వెం కటేశ్, పత్యార నర్సింహ్మ, బండి నర్సింహ్మ, సయ్యద్ ముజమ్మిల్ అహ్మద్, భరత్ రెడ్డి, నయీమ్, తదితరులు పాల్గొన్నారు.



# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్న ప్రాంతాలు

## రాజేంద్రనగర్, శివరాంపల్లి, హిమాయత్ సాగర్, మైలార్ దేవ్ పల్లీలలో సరఫరాలో అంతరాయం

రాజేంద్రనగర్, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమాత్తుల నిమిత్తం శనివారం సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఉప్పర్ పల్లి విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన గోల్డెన్ హిట్స్ కాలని, హ్యాపీ హోమ్స్ కాలనీ, జన చైతన్య పరిసర ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, ఉప్పరపల్లి ఫోర్ట్ వ్యూ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఫోర్టు వ్యూ కాలనీ, అశోక్ విహార్ కాలనీ, సత్సంగ్ కాలనీ ప్రాంతాలలో శనివారం మధ్యాహ్నం 12 నుండి 12:30 వరకు, గ్రీన్ వాక్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలలో మధ్యాహ్నం 11 నుండి 11:30 వరకు గ్రీన్ వాక్ కాలనీ, మానస వ్యాలీ, రాజేంద్రనగర్, మాణిక్యమ కాలనీ, గాంధీనగర్ పరిసర ప్రాంతాలు, రాజేంద్రనగర్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు బుద్వేల్, జన చైతన్య ఫేస్ 1,2,3,4, సాయి కృష్ణ కాలనీ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని కోరారు.

### మైలార్ దేవుపల్లి శిక్షణలో...

మైలార్దేపల్లి విద్యుత్ ఫీడర్ , బృందావన్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన టాటానగర్, బృందావన్ కాలనీ, ప్రగతి కాలనీ, మోడల్స్ కాలనీ, మైలార్దేపల్లి, రామకృష్ణహిల్స్, వినాయక నగర్ ప్రాంతాలలో శనివారం ఉదయం 11 నుండి 11:30 వరకు బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు అలీనగర్, అయేషా కాలనీ, అహ్మద్నగర్, ప్యాలెస్ వ్యూ కాలనీ, కింగ్స్ ఎవెన్యూ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాల అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.

### శివరాంపల్లి సెక్షన్లో..

శివరాంపల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో సులేమాన్ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శు క్రవారం ఉదయం 11:30 నుండి 12 గంటల వరకు సులేమాన్ నగర్, కాజా హోటల్, డైమండ్ సిటీ, మధ్యాహ్నం 12 నుండి 12:30 వరకు చింతల్ మెట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వాదేయి సులేమాన్ నగర్, అక్బర్ హిల్స్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ తెలిపారు

### హిమాయత్ సాగర్ లో...

హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో రాధా నగర్ ఫేస్ 1,2, పద్మశ్రీ హిల్స్, నర్సారెడ్డి రోడ్ నెంబర్ 1 నుండి 10 వరకు, ఇంద్రారెడ్డి 60 యార్డ్స్, ఫీరం చెరువు, కేకే కన్వెన్షన్ ప్రాంతాలలో మధ్యాహ్నం 12:30 నుండి 1:00 వరకు, తిరుమల గార్డెన్, బండ్లగూడ విలేజ్, శివాలయం, ఆర్మీ, పద్మశ్రీ హిల్స్, మ్యాపిల్ టౌన్, పావని హార్మోని, సాయి శక్తి, ప్రశాంత్ నగర్ వెంకటేశ్వర కాలనీ ప్రాంతాలలో 11:30 నుండి 12 గంటల వరకు, ఇండస్ వ్యాలీ, భవాని కాలనీ, సంజీవ్ గాంధీ కాలనీ, లిండం, సంజం సిటీ, శివ సాయి నగర్, ఫేస్ 1,2, బైరాగి గూడ, సుబ్రహ్మణ్యం కాలనీ, శివ పూరి కాలనీ, విద్యానగర్ కాలనీ ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు, పరమేష్ హోటల్, వై జంక్షన్, వెస్ట్ ఎండ్ కాలనీ, హైదర్ షాకోట్, శాంతినగర్, హిమగిరి కాలనీ రోడ్ నెంబర్ 1 నుండి 7 వరకు, లక్ష్మీ నగర్ లలో మధ్యాహ్నం 12 గంటల నుండి 12:30 వరకు, పి అండ్ టీ కాలనీ, వై జంక్షన్, ఏబిసి బ్లాక్, కీర్తి రిచ్మండ్ విల్లాస్, హైయ్యర్ ఎంక్లేవ్, పోచమ్మ గుడి ప్రాంతాలలో మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరాలలో హిమాయత్ సాగర్ సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర సింగ్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.


తన జన్మ దిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేయటానికి తల్లి దండ్రులు జి.శ్రీనివాస్ రెడ్డి - డాక్టర్ అఖిలతో కలసి సిద్ధంగా ఉన్న చిన్నారి అవిఘ్న


అవిఘ్న పుట్టిన రోజు వేడుకలలో మేకల దామోదర్ రెడ్డి స్నేహితులు వారి కుటుంబ సభ్యులు


కేక్ కట్ చేయటానికి ముందు

# అంగరంగ వైభవంగా అవిఘ్న మొదటి జన్మదిన వేడుకలు

బుద్వేల్,డిసెంబరు27(ప్రభాత ఉదయం): జి శ్రీనివాస్ రెడ్డి-డాక్టర్ అఖిల ప్రథమ పుత్రిక అవిఘ్న జన్మదిన వేడుకలు శుక్రవారం శంషాబాద్ మండలం లోని " విలేజ్ " విల్లాస్ క్లబ్ హౌస్ లో అంగరంగ వైభవంగా జరిగాయి. నానమ్మ స్వర్ణలతా రెడ్డి, తాతయ్య సత్యనారాయణ రెడ్డి ల ఆశీస్సులతో ఈ వేడుకలు నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో అమ్మమ్మ మేకల వనితారెడ్డి , తాత మేకల దామోదర్ రెడ్డి లు పాల్గొన్నారు. ఇరు కుటుంబాల బంధువులు, స్నేహితులు జన్మ దిన వేడుకలకు హాజరై అవిఘ్న ను ఆశీర్వదించారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బుద్వేల్, డిసెంబరు27 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని నేషనల్ అకాడమీ అఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) ఉ ద్యోగులు, కార్మికులు శుక్రవారం రాజేంద్రనగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం, శ్రీ అయ్యప్ప స్వామీ దేవాలయం పరిసరాలలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలను శుభ్రం చేశారు. చెత్తా చెదారాన్ని ఎత్తివేశారు. ఈ సందర్భంగా నార్మ్ ఛీఫ్ టెక్నికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ ఆహీరే, చీఫ్ టెక్నికల్ ఆఫీసర్ ఎం.శేఖర్ రెడ్డి , నార్మ్ డాక్టర్ డాక్టర్ వెంకట్ కుమార్, డాక్టర్ పి.వెంకటేశంలు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలన్నారు. పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడు ఆ ప్రాం తంలో ఉన్న ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. నార్మ్ ఉద్యోగులు, సిబ్బంది అధ్వర్యంలో స్వచ్ఛత పక్వాడ లో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామీ దేవాలయం, శ్రీ అయ్యప్ప స్వామీ దేవాలయాల పరిసరాలలో పరిసరాలను శుభ్రం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నార్మ్ లో పనిచేస్తున్న టి.సురేందర్, పత్యార నర్సింహ్మలు పాల్గొన్నారు.



రాజేంద్రనగర్ హరి హర క్షేత్రం అవరణలో స్వచ్ఛత పక్వాడలో పాల్గొన్న నార్మ్ ఉద్యోగులు, కార్మికులు


పరిసరాలను శుభ్రం చేస్తున్న సిబ్బంది


ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసిన కానిస్టేబుల్, హోంగార్డు తో పాటు మరో ఇద్దరు వ్యక్తులు

# డ్యూటీ ఫ్రీ మద్యం బాటిళ్లు విక్రయిస్తున్న, కొనుగోలు చేస్తున్న నలుగురు అరెస్ట్

## ఈ కేసులో ఒకరు పరారీ

బుద్వేల్, డిసెంబరు27 (ప్రభాత ఉదయం): విదేశీ ప్రయాణికుల పాస్ పోర్టు లపై శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో డ్యూటీ ఫ్రీ మద్యం బాటిళ్లను కొనుగోలు చేసి వాటిని బయట ఎక్కువ ధరకు విక్రయిస్తున్న విమానాశ్రయంలో కానిస్టేబుల్ గా, హోంగార్డుగా పనిచేస్తున్న వారితో పాటు వారికి సహకరిస్తున్న, కొనుగోలు చేస్తున్న వారిని ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 15 లక్షల విలువ చేసే డ్యూటీ ఫ్రీ మద్యం, మిలట్రీ మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. వివరాలను శుక్రవారం శంషాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ క్రిష్ణ ప్రియ వెల్లడించారు. శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కానిస్టేబుల్ గా పనిచేస్తున్న గేమ్యా నాయక్ (37) రెండున్నర సంవత్సరాలుగా విమానాశ్రయం పోలీస్ ఔట్ పోస్టు లో కానిస్టేబుల్ గా పనిచేస్తున్నాడు. అతనికి అదే ఔటోపోస్టులో హోంగార్డు గా పనిచేస్తున్న బండారి లింగయ్య (36)తో పరిచయం ఏర్పడింది. ప్రయాణికులను బోర్డింగ్ లో దిం పడం, వీఐపీల కోసం ప్రోటోకాల్ విధులు నిర్వహించేవారు. ఆ క్రమంలో వారు విదేశీ ప్రయాణికుల వద్ద ఉన్న పాస్పోర్టుపై హైదరాబాద్ డ్యూటీ ఫ్రీ మద్యం దుకాణం కౌంటర్ పై కూర్చున్న మహేశ్వర్ తో పరిచయం చేసుకుని డ్యూటీ ఫ్రీ మద్యం కొనుగోలు చేసేవారు. అలా కొనుగోలు చేసిన డ్యూటీ ఫ్రీ మద్యం బాటిళ్లను ఇతరులకు అమ్ముతు సొమ్ము చేసుకునే వారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం శంషాబాద్ లోని డిస్ట్రిక్ టాస్క్ ఫోర్స్ బృందం ఎక్సైజ్ పోలీసులు డ్యూటీ ముగించుకుని బయటకు వచ్చిన కానిస్టేబుల్ గేమ్యానాయక్ కు చెందిన హ్యూందాయ్ వెన్యూ కారును పట్టుకుని సోదాలు చేయగా, అందులో ఆరు డ్యూటీ ఫ్రీ మద్యం బాటిళ్లు, నాలుగు మిలట్రీ మద్యం బాటిళ్లు దొరికాయి. గేమ్యా నాయక్ వద్ద డ్యూటీ ఫ్రీ మద్యం బాటిళ్లు కొనుగోలు చేయడానికి వచ్చి విమానాశ్రయం వద్ద నాలుగు రాయల్ సెల్యూట్ బాటిళ్లతో ఉన్న మాదాపూర్ అయ్యప్ప సొసైటీ కి చెందిన గీధర హరీష్ కుమార్ రెడ్డి(24)ను పటుకున్నారు. విచారణలో గౌలిదొడికి చెందిన అర్ట్ బోటిక్ హోటల్ లో హరీష్ కుమార్ రెడ్డి(24)ను పట్టుకున్నారు. విచారణలో గౌలిదొడ్డికి చెందిన అర్ట్ బోటిక్ హోటల్ లో 16 గోల్డ్ లేబుల్ బాటిళ్లను రాఘవేంద్రరావు కి విక్రయిచగా ఆయన తన హ్యూందాయ్ 120 కారు టీజి09 డీ 123 లో ఉంచినట్లు తెలిపాడు. వెంటనే అక్కడికి వెళ్లగా కారులో ఎనిమిది గోల్డ్ లేబుల్ విస్కీ బాటిళ్లు పట్టుబడ్డాయన్నారు. ఇంకొక కారులో హోంగార్డు బండారి లింగయ్య మారు తీ డిజైర్ కారు ఏపీ09 బీడబ్ల్యు 4066ను ఆరాంఘర్ చౌరస్తాలో నిలిపి ఉండగా పట్టుకున్నామన్నారు. అందులో 23 డ్యూటీ ఫ్రీ మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామన్నారు. వారిని తదుపరి విచారణ కోసం శంషాబాద్ పోలీసులకు అప్పగించడం జరిగిందన్నారు. ఈ కేసులో కానిస్టేబుల్ గేమ్యా నాయక్, హోంగార్డు బండారి లింగయ్య, సాఫ్ట్వేర్ ఇంజనీర్ గీధర హరీష్ రెడ్డి, హోటల్ మేనేజర్ పొట్లూరి రాఘవేంద్రరావు లను ఆరెస్ట్ చేశారు. మహేశ్వర్ పరారీలో ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. డ్యూటీ ఫ్రీ మద్యాన్ని విక్రయిస్తుండగా పట్టుకున్న సిబ్బందిని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ వివి కమలహాసన్ రెడ్డి అభినందించారు.


అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ టి ప్రేమ్ దాస్ గౌడ్ తదితరులు,


అయ్యప్ప స్వామి



# దక్కన్ శబరిపీఠంలో మిన్నంటిన అయ్యప్పస్వామి భక్తుల శరణుఘోషలు

**కేరళ రంజిత్ తాంత్రిచే శాస్త్రోక్తంగా మహామండల ఏకశిల పదునెట్టాంబడి పూజ. మెట్ల పూజ తిలకించడానికి వందలాదిగా తరలి వచ్చిన భక్తులు. భక్తపారవశ్యమైన కాటేదాన్ మణికంఠ హిల్స్ అయ్యప్ప ఆలయ పరిసరాలు**

బుద్వేల్, డిసెంబరు27(ప్రభాత ఉదయం): కాటేదాన్ కొంగనెల్లి కొండ స్వామియే శరణం అన్న భక్తుల శరణుఘోశలతో మిన్నంటింది. మణికంఠ హిల్స్ లోని దక్కన్ శబరిపీఠం భక్త జనసంద్రంగా మారింది. శబరిమల వెళ్లలేని భక్తులకు ఇక్కడే తన దర్శనమిచ్చాడు అక్కడి నిజరూపంతో ఆ అయ్యప్పస్వామి. దక్కన్ శబరిమలగా పేరుగాంచిన కాటేదాన్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ఆలయ అనవాయితీ పరంపరలో భాగంగా శుక్రవారం మహా మండల పడిపూజ కార్యక్రమం అత్యంత భక్తి,శ్రద్ధలతో కూడిన నిష్టతో చేపట్టారు. తెల్లవారు జామున 5.30 గంటలకు గణపతి హోమంతో మండల పూజ క్రతువు ప్రారంభం అయింది. అనంతరం శ్రీ అయ్యప్పస్వామివారికి నెయ్యాభిషేకాలు, బస్మాభిషేక పూజలను వందలాదిగా తరలి వచ్చిన దీక్షలో ఉన్న స్వాములతో పాటు సాధారణ భక్తులు జరిపించారు. అలంకార ప్రియుడైన శ్రీఅయ్యప్ప మూలవిరాట్ దేదీప్యమానంగా బంగారు ఆభరణాలు, వివిధ పుష్పాలతో అలకరించారు. దాంతో స్వామియే శరణం అయ్యప్ప అంటూ భక్తులు మణికంఠుని దర్శించడానికి బారులు తీరారు. సాయంత్రం ఆరు గంటల నుంచి మండల పూజలో ప్రధాన ఘటం అయిన ఏక శిల పడునెట్టాంబడి( పద్దెనిమిది మెట్లు ) పూజా మహోత్సవాన్ని సేవా సమితి ప్రతినిధులు, గురుస్వామి సంకూరి జయప్రకాష్ బృంధంచే శబరిమలలో జరిపే విధంగా శుక్రవారం రాత్రి దక్కన్ శబరిపీఠంలో వందలాది భక్తజనం స్వామియే శరణం అన్న వేడుకోలు నడుమ కేరళ నుంచి ప్రత్యేకంగా ఆహ్వానించిన రంజిత్ తాంత్రీ స్వామి మండల మహాపడి పూజ నిర్వహించారు. మాలాధారణ చేసిన స్వాములతో పాటు సాధారణ భక్తులు పడిపూజ కనులా వీక్షించి స్వామియే శరణం అంటూ ఆ అయ్యప్పను వేడుకున్నారు. అనంతరం ఆలంకారప్రియుడిగా దర్శనమిచ్చిన స్వామి వారి మూలవిరాట్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో రాముగౌడ్ బృంధం ఆలపించిన భజనగీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి.ప్రకాష్ గౌడ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ టి.ప్రేమ్ దాస్ గౌడ్, సారంగ రవి కుమార్, వెంకటేష్, నర్సిరెడ్డి, అంజి, అర్థం శ్రీనివాస్, సిరంగి బుచ్చయ్య, వివేక్, సోమ శ్రీనివాస్, మాదవరెడ్డి, రంగ రవీందర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# తెలంగాణ జూనియర్ ప్రీమియర్ లీగ్ సొంతం చేసుకున్న ఏకే 47 క్రికెట్ టీం

శంషాబాద్,డిసెంబర్ 27( ప్రభాత ఉదయం) శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని తొండుపల్లి లో ఐదు రోజులపాటు జరిగిన తెలంగాణ జూనియర్ ప్రీమియర్ లీగ్ అండర్ 16 టోర్నమెంటును ఏకే 47 క్రికెట్ టీం గెలుచుకున్నది. పోటీలలో విజయం సాధించిన ఏకే 47 జట్టుకు కిషన్ గూడ 11వ వార్డు కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ 50 వేల రూపాయల నగదును అందజేశారు. ఎంతో ప్రతిభ కనబరిచి టైటిల్ను గెలుచుకున్న జట్టు సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. క్రీడాకారులకు తాను ఎప్పుడు అండగా ఉంటానని సూచించారు. ఇలాంటి టోర్నమెంట్లు తరచుగా నిర్వహించడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల ప్రతిభ వెలుగు చూస్తుందన్నారు. బిజెపి నాయకుడు కొండ పరమేష్ గౌడ్ మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో తమ ప్రతిభను చాటాలని సూచించారు . వ్యక్తిగత ప్రదర్శనతో పాటు జట్టు విజయం కోసం నిస్వార్థంగా ఆడిన యువకులను ఆయన అభినందించారు . శంషాబాద్ బిజెపి నాయకుడు కొండ పరమేష్ గౌడ్. దొడ్డ పెంటయ్య. కొండ దర్శన్. రాజు. రమేష్. శివశంకర్ గౌడ్. సాయిశంకర్. చిట్టి. నాగరాజు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కేంద్ర హెూం సహాయ మంత్రి బండికి ఘన స్వాగతం పలికిన జిల్లా ప్రధాన కార్యదర్శి డికె స్నిగ్ధా రెడ్డి

## తేనీటి విందులో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి

గద్వాల టౌన్, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం)గద్వాల నియోజకవర్గంలో పర్యటన నిమిత్తం గద్వాల్ కు విచ్చేసిన కేంద్ర హెూం సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ శుక్రవారం గద్వాల జిలా బీజేపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. గద్వాల నియోజకవర్గం గట్టు మండలంలోని మాచర్ల, తదితర గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలను మంత్రి బండి సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నారు. దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి మృతి చెందడంతో జిల్లాలో అధికారిక కార్యక్రమాలు రద్దు అయ్యాయి. కేంద్ర మంత్రి బండి రాయచూర్ జిల్లా నుండి గద్వాలకు చేరుకున్న సందర్భంగా బిజెపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం గద్వాల పట్టణంలోని మహబూబ్ నగర్ ఎంపీ డికె అరుణ నివాసంలో బీజేపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి బండి సంజయ్ ను బీజేపీ నాయకులు శాలువాతో సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన తేనీటి విందులో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. కేంద్ర మంత్రి బండి రాకతో న్యాయవాదులు గద్వాల కోర్టు సముదాయ నిర్మాణానికి గద్వాల పీజేపీ క్యాంపు కార్యాలయంలో స్థలం కేటాయించాలని విన్నపించారు. అలాగే తపస్ జిల్లా నాయకులు రాష్ట్రంలోని జాతీయ విద్యా విధానం అమలు చేయాలని ఇన్కమ్ టాక్స్ రూ. 5 లక్షలకు పరిమితి పెంచాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అలాగే కేజీబీవీ లో పనిచేస్తున్న సర్వ శిక్షణ అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని మరియు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.25 లక్షలు ఇవ్వాలని, ఆరోగ్య భద్రత కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్ వైద్య ఆఫీసర్లు 2023 నోటిఫికేషన్ భర్తీ చేయాలని ఎన్ హెచ్ ఎం స్కీం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ఐదు సంవత్సరాలు పనిచేసిన ఉద్యోగులను పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్ర కల్పించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగేర శివారెడ్డి అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకటరాములు, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మిర్జాపురం వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు కృష్ణవేణి, రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి, కౌన్సిలర్లు త్యాగరాజ్, కుమ్మరి శీను బండల పాండు, రజక జయ శ్రీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.




# న్యాయవాదుల దీక్షకు మద్దతు తెలిపిన సీపీఐ నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం)గద్వాల జిల్లా నూతన కోర్టు సముదాయాన్ని అనంతపూర్ గుట్టల్లో కాకుండా పీజేపీ దగ్గర ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గత 10 రోజులుగా జిల్లా న్యాయవాదులు చేస్తున్న దీక్షలకు శుక్రవారం సీపీఐ జిల్లా నాయకులు దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి సంపూర్ణ మద్దతును తెలియజేశారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల సౌకర్యాలను ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని లోతుగా చర్చించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ) కోర్టు పిజేపీ లో ఏర్పాటు కోసం వారి పోరాటానికి మద్దతు ఇస్తున్నదని స్పష్టం చేశారు. ఈరోజు కొంత మంది అనంతపురం గుట్టల్లో అభివృద్ధి అంటున్నారు కాని ప్రజలకు మేలు జరగని అభివృద్ధి ,ఇబ్బందులు కల్గించే అభివృద్ధి అవసరం లేదని అందుకే సిపిఐ ప్రజల పక్షాన ఆలోచించి నిలబడి ఉంటుందన్నారు. ఈ పోరాటాన్ని వ్యతిరేకించే వాళ్లు శాస్త్రీయత తో ఆలోచించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఒక వైపే కాకుండా రెండవ వైపు సానుకూల వైఖరి తీసుకోకుంటే ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లె అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు పట్టుదలకు పోకుండా ప్రజల ఇబ్బందులను గురిచేయకుండ నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఆశన్నా, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు రాంనాథ్, ఏఐటీయూసీ నాయకులు వెంకట్రామిరెడ్డి, AISF జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్, రైతు సంఘం నాయకులు గోపాల్ రావు, సీపీఐ నాయకులు రవి, కిరణ్, నరేష్, నారాయణ తదితరలు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే శాఖ పరిధిలోని సికింద్రాబాద్ రైల్ నిలయంలోని రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ జైన్‌తో సమావేశమైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం) నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గత ఏడాది కాలంగా రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయించడం కోసం పక్కా ప్రణాళికతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలను సమన్వయ పరుస్తూ వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు బి , రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అవసరమైన అన్ని అనుమతులు పొందిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం రైల్వే అధికారులను కలిసి త్వరితగతిన బ్రిడ్జి ల నిర్మాణం మొదలుపెట్టాలని కోరుతూ... బ్రిజీల నిర్మాణం కోసం రైల్వే అధికారులు సహకారం చాలా ఉన్నదని అందుకు మల్కాజిగిరి ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.రైల్వే జనరల్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లిన పలు ఇతర సమస్యలు ఆర్. కె పురం ఫ్లై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మించాలని, తుర్కపల్లి ఆర్.యు.బి నిర్మాణం కోసం అన్ని అనుమతులు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా లభించాయని రైల్వే శాఖ పనులు త్వరగా ప్రారంభించాలని. బొల్లారం బజార్ కొత్త బస్తీ ప్రాంతంలో రైల్వే స్థలంలోని నాలా సమస్యను టన్నెల్ విస్తరించి పరిష్కరించాలని గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మిర్జాల్ గూడ శ్రీ రేణుకా ఎల్లమ్మ టెంపుల్ మరియు మల్కాజిగిరి లోని రైల్వే క్వార్టర్స్ దుర్గా మాత టెంపుల్ దశాబ్దాలుగా క్రితం ప్రతిష్టించడం జరిగింది, ఈ ఆలయాలను కూల్చి వేయాలని రైల్వే అధికారులు నోటీసులు జారీ చేయడంతో స్థానిక ప్రజలు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని ఆశ్రయించడంతో ఈ రైల్వే జనరల్ మేనేజర్ తో జరిగిన సమావేశంలో దశాబ్దాలుగా అక్కడి ప్రజలు నమ్మకంగా అమ్మవార్లను కొలవడం, తెలంగాణ రాష్ట్ర ప్రతీక అయిన బోనాల పండుగ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదని ప్రజల నమ్మకాన్ని విశ్వాసాన్ని కాపాడాలని, ఆలయాలను కూల్చే ఆలోచన విరమించుకోవాలని.వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్ లో రైల్వే స్థలం ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న చిన్నపాటి స్థలంలో స్థానిక పేద మహిళలు కుట్టు మిషన్ ఏర్పాటు చేసుకుని,జీవనోపాధి సాగిస్తున్నారని, ఆ స్థలం ఖాలి చేయాలని రైల్వే అధికారులు బోర్డు ఏర్పాటు చేశారని, మహిళలకు న్యాయం.చేయాలని ఎమ్మెల్యే కోరారు. సానుకూలంగా స్పందించిన అరుణ్ జైన్ త్వరలోనే వాజపేయి నగర్ గౌతమ్ నగర్ ఆర్.యు.బి.లు ప్రారంభం అవుతాయని , ఆర్.కే పురం ఫ్లై ఓవర్ అదనంగా రెండు లైన్ల నిర్మాణం కోసం కూడా ప్రతిపాదనలు పంపిస్తామని ఇతర సమస్యలను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ సీనియర్ నాయకులు డోలి రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, జీ.కే.హనుమంతరావు , చిన్న యాదవ్ రాజశేఖర్ తదితరులు అన్నారు.



# బోనమెత్తిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

గద్వాల టౌన్, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం) విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్షా అభియాన్ (ఎస్ఎస్ఏ) ఉద్యోగుల ను పర్మినెంట్ చేసి, వారు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరుకుంది. సమ్మెలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఉద్యోగులు బోనాలతో ఊరేగింపు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గద్వాల తహసిల్దార్ కార్యాలయం సమీపంలో సమ్మె శిబిరం నుంచి అంబేద్కర్ చౌరస్తా, కృష్ణవేణి చౌరస్తా మీదుగా సుంకులమ్మ దేవాలయం వరకు ఊరేగింపు సాగింది. సమగ్ర శిక్ష ఉద్యోగులు బోనాలను తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేలా అనుగ్రహించాలని అమ్మవారిని మొక్కుకున్నారు. ఈ సందర్భంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మె శిభిరాన్ని పీఈటి కృష్ణ, ఎస్ జిఎఫ్ సెక్రటరీ జితేందర్, పీఈటీ అసోసియేషన్ సెక్రటరీ భరత్ కుమార్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో దశా బ్ద కాలంగా ప్రభుత్వ బడుల్లో మధ్యాహ్న భోజన పథకంతో పాటు ఇతర పనుల్లో ఎస్ ఎస్ఏ ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే ఎస్ఎస్ఏ ఉద్యో గుల సమస్యలు పరిష్కరిస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇచ్చిన మాట నిలబెట్టుకో వాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల డిమాండ్ల విషయంలో ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని సమగ్ర శిక్ష ఉద్యోగులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ గుంటి గోపిలత, గద్వాల్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి, కేటిదొడ్డి స్పెషల్ ఆఫీసర్ పద్మవతి, కేజీబీవీ ధరూర్ స్పెషల్ ఆఫీసర్ విటి. గోమతి, ఐజా కేజీబీవీ చెన్న బస్సమ్మ, మల్దకల్ కేజీబీవీ స్పెషలాఫీసర్ విజయలక్ష్మి, వడ్డేపల్లి కేజీబీవీ స్పెషలాఫీసర్ పద్మ, రాజోలి కేజీబీవీ స్పెషలాఫీసర్ చంద్రకళ, ఉండవెల్లి స్పెషల్ ఆఫీసర్ పరిమళ , అల్లంపూర్ కేజీబీవీ స్పెషలాఫీసర్ కృష్ణవేణి, మానపాడు కేజీబీవీ స్పెషలాఫీసర్ అనురాధ, ఇటిక్యాల కేజీబీవీ స్పెషలాఫీసర్ ఆసియా బేగం, యు ఆర్ఎస్, స్పెషల్ ఆఫీసర్ శేషన్న, సిఆర్టీలు, పీజీసీఆర్టీలు, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.


కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసిన గద్వాల ఎమ్మెల్యే

# నియోజకవర్గ అభివృద్ధిపై పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కేంద్రమంత్రికి అందజేత

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం) కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా కేంద్రంలోని అగ్రికల్చర్ యూనివర్సిటీ గెస్ట్ హౌస్ నందు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను శుక్రవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ని ఎమ్మెల్యే శాలువాతో సన్మానించి శ్రీ స్వామి వివేకానంద చిత్రపటాన్ని బహూకరించారు.ఈ సందర్భంగా గద్వాల నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి బండికి గద్వాల ఎమ్మెల్యే విన్నపించారు. గద్వాల నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, సాగునీటి ప్రాజెక్టులు నిధులు కేటాయించాలని గద్వాల ఎమ్మెల్యే కోరారు. అక్షరాస్యతలో వెనుకబడిన గద్వాల జిల్లాలో నవోదయ స్కూల్, సైనిక్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం తో పాటు గట్టులో ట్రామా కేర్ సెంటర్ మంజూరు చేయాలని కోరారు. జిల్లాలో పరిశ్రమల అభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు వంటి వాటిపై చర్చించారు. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మధ్య రవాణ సౌకర్యార్థం గద్వాల- రాయచూర్ రహదారిని నాలుగు లైన్ల రోడ్డుగా విస్తరించాలని గద్వాల ఎమ్మెల్యే బండ్ల, రాయచూర్ ఎమ్మెల్యే డాక్టర్ శివరాజ్ పాటిల్ మంత్రిని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి బండి సమస్యల పరిష్కారానికి కృషి చేసి, గద్వాల నియోజక వర్గ అభివృద్ధిపై అన్ని విధాలుగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.గద్వాల ఎమ్మెల్యే వెంట గద్వాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ కురవ నల్ల హనుమంతు, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ దౌలు, రాయచూర్ కౌన్సిలర్ తిమ్మారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు నాయకులు ఉరుకుందు, గోవిందు, కురుమన్న, ధర్మ నాయుడు , యుగంధర్ గౌడ్, కొత్త గణేష్, రాజు, నాగార్జున, తదితరులు ఉన్నారు.




# జేసీబీ వాహనం ఢీకొని ఇంటి గోడలు బీటలు

కేటిదొడ్డి, డిసెంబర్ 27(ప్రభాత ఉదయం) జేసీబీ వాహన డ్రైవర్ నిర్లక్ష్యంతో వాహనాన్ని ఇంటికి తగలించడంతో ఇంటి గోడలు బీటలు వారాయి. ఈ ఘటన కేటిదొడ్డి మండలం పాతపాలెం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. మైనర్ బాలుడు జెసిబి వాహనాన్ని నడపడం వల్లే ఈ ప్రమాదం చోటు చేసుకుందని ఇంటి యజమాని సయ్యద్ పాష ఆరోపించారు. వివరాలోకి వెళ్లితే... పాతపాలెం గ్రామానికి చెందిన మైనర్ బాలుడు శుక్రవారం జేసిబి వాహనాన్ని నడుపుకుంటూ గ్రామంలో వెళ్లుతున్నాడు. గ్రామానికి చెందిన సయ్యద్ పాష ఇల్లు రోడ్డు పక్కన ఉండటంతో ప్రమాదవశాత్తు ఆ ఇంటిని జెసిబి వాహనం ఢీ కొనడంతో సయ్యద్ ఇల్లు పాక్షికంగా దెబ్బతిన్నది. మైనర్ బాలుడు జెసిబి వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం చోటుచేసుకుందని ఇంటి యజమానులు ఆరోపించారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని పోలీసులు అవగాహన కల్పించిన తల్లిదండ్రులు ఇస్తుండటంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ప్రజలు ఆరోపించారు.


డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

# దేశానికి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చేసిన సేవలు వెలకట్టలేనివి

## ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం) మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు వెలకట్టలేని వని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ అనారోగ్య సమస్యలతో ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్సపొందుతూ గురువారం రాత్రి మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా శుక్రవారం గద్వాల నియోజకవర్గంలో మాజీ ప్రధాని చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల, కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కౌన్సిలర్లు దౌలు, పూడూరు కృష్ణ, నాయకులు ప్రభాకర్ గౌడ్, గోవిందు,కురుమన్న ధర్మ నాయుడు, సంగాల నర్సింహులు, గంట రమేష్, మోబిన్, కొత్త గణేష్ , శ్రీనివాస్ యాదవ్, వీరేష్, వెంకటస్వామి, రాజు, ప్రవీణ్, తిమ్మప్ప, నాగార్జున, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత నివాసంలో....

మాజీ జెడ్పీ చైర్ పర్సన్ సరిత నివాసంలో కాంగ్రెస్ నాయకులు తిరుపతయ్య ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశం ఇతర దేశాలకు పోటీపడే విధంగా ఆర్థిక సంస్కరణలు రూపొందించి తనదైన ముద్ర వేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో ప్రధానిగా మన్మోహన్ సింగ్ పోషించిన పాత్ర తెలంగాణ ప్రజలు మర్చిపోరని గుర్తు చేశారు. ఆయన మృతి దేశానికి తీరని లోటని, ఆయన రాజకీయ, ప్రధాని పనితీరు నేటితరం నాయకులకు ఆదర్శనీయమని అన్నారు.




# ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

## మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయింది:టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి,డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం) ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం అని టీపీసీసీ అధికార ప్రతినిడాక్టర్ సత్యం శ్రీరంగం అన్నారు. భారత దేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ (92) మృతి పట్ల గాంధీ భవన్ లో వారి చిత్ర పటానికి టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు టి. కుమార్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ప్రధాన కార్యదర్శులు చరణ్ కౌశిక్ యాదవ్, జగదీష్ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఆర్థిక సంస్కరణలతో దేశ భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దిన పరిపాలనా దక్షుడు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం అన్నారు. మన్మోహన్ సింగ్ ప్రధానిగా, ఆర్థిక మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా, వాణిజ్య మంత్రిత్వశాఖ సలహాదారుగా, ఆర్థికశాఖ ప్రధాన సలహాదారుగా, ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యదర్శిగా, ప్రణాళిక సంఘం ఛైర్మన్‌గా, ఆర్బీఐ గవర్నర్‌గా, ప్రధాని సలహాదారుగా, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిటీ చైర్మన్ వంటి బాధ్యతలు నిర్వహించారని, దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన ప్రధానుల్లో ఒకరని అన్నారు. దేశ ఆర్థిక చరిత్రనే మలుపు తిప్పిన నాయకుడని, చారిత్రాత్మకమైన ఎన్నో పథకాలు మన్మోహన్ సింగ్ హయాంలోనే రూపుదిద్దుకున్నాయని, జాతీయ ఉపాధి హామీ పథకం ఆయన హయాంలోనే పురుడుపోసుకుందని అన్నారు. విద్యాహక్కు చట్టం, సమాచారహక్కు చట్టం, జాతీయ ఆహార భద్రతా చట్టం, ఆధార్ కార్డు, వివిధ పథకాల్లో లబ్ధిదారులకు ప్రత్యక్ష నగదు బదిలీ వంటి విధానాలను ఆయన సర్కారే అమలు చేసిందన్నారు. మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలకుగాను భారత ప్రభుత్వం ఆయనను పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని అన్నారు. మన్మోహన్ సింగ్ మృతితో భారతదేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని, మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు.

# పంజాబ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## బ్రిడ్జిపై నుంచి పడ్డ బస్సు: 8 మంది మృతి

చండీగఢ్, డిసెంబర్ 27 (ప్రభాత ఉదయం) పంజాబ్‌లో ఓ బస్సు బ్రిడ్జిపై నుండి పడిపోయింది. ఈ ప్రమాదంలో 8మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. పంజాబ్‌లోని భటిండాలో శుక్రవారం ఈ ఘటన జరిగింది.బస్సు తల్వాండి సాబో నుండి భటిండాకు బయలుదేరింది. భారీ వర్షం కారణంగా ప్రమాదవశాత్తు బస్సు బ్రిడ్జిపై నుండి కాల్వలోకి పడిపోయింది. ఆ సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకుని, గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తుకు ఆదేశించినట్లు సీనియర్ పోలీసులు తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. “RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.